# కథకాని కథ

యు. వీరన్న



"అమగారు !" దీనంగా పలకరించింది లచ్చి

"ఏమిటే, ఈరోజు అంట్లు తోమటానికి రాలేదు ?" పుటలను తిప్పుతూనే ప్రశ్నించింది లోకేశ్వర్‌గారి రెండో భార్య సుబ్బమ్మ

సుబ్బమ్మ చదువుకున్నది కాదు కాని, అలా ఉండాలనే ఆతృత అందుకే అలంకారం ఆమె హక్కు. హోదాగా ప్రవర్తించాలనే అభిలాష పదిమంది మధ్య తిరగాలనే కాంక్ష, పేరు తెచ్చుకోవాలనే ఆకాంక్ష

"నా మామకు సుస్తీ జాస్తి అయిందమ్మగారు అందుకే రాలే "

"మరి, ఇప్పుడెందుకొచ్చావ్ ?"

"మందులు కొనాలి. డబ్బులు కావాలమ గారు "

"నా దగ్గర దాచిపెట్టావా ?"

"అదికాదు అమగారు, మీ కడ ..."

"నా దగ్గర ఏమిలేదు వెళ్ళు, వెళ్ళు .." చీదరించుకుంది

"అలా అనకండమ్మగారు నా మామకు బాగైయాక మీ డబ్బు పూల్లో పెట్టి ఇస్తాను నా మాట నమ్మండమ్మగారు ఓ పాతిక " బ్రతిమాలింది

"పాతికలేవు, పరకాలేవు వెళ్ళు .." కోపగించుకుంది సుబ్బమ్మ.

"అమగారు "

"నమస్కారమండి సుబ్బమ్మగారు ! " తలుపు దగ్గర నుండి పిలుపు

సుబ్బమ్మతోపాటు లచ్చి తలుపులు వేపు చూచింది ఆరు మంది అందమైన ఆడవారు ఆనందంతో నవ్వుతూ పూలమాలతో కనిపించారు వారు ఎవరో అర్థం కాకపోయినా సుబ్బమ్మ పెదాలపై చిరునవ్వు చిందిస్తూ లేచి నిల్చొని "రండి. రండి " అంటూ ఆహ్వానించింది.

వారు గబగబ వచ్చి, ఆ పూలమాలను సుబ్బమ్మ మెళ్ళోవేసి చప్పట్లు కొట్టారు. సుబ్బమ్మ ఉబ్బి, తబ్బిబ్బులైంది వాళ్ళంద దరిని సోఫాలో కూర్చోబెట్టి టిఫెన్‌కు ఆర్డర్ ఇచ్చింది

"ఇదేమిటండీ?" పూలమాలను బల్లపై నుంచి తాను సోఫాలో కూర్చుంది

"ఎందుకేమిటి మీరు మా దారిద్ర్య నివారణ సంఘానికి అధ్యక్షులు అంది ఒకావిడ

"అంటే " అర్థంకాక ప్రశ్నించింది సుబ్బమ్మ

"బీదవారికి ఉచితంగా సౌకర్యాలు కలిగించటం" వివరించింది మరో ఆవిడ

"చాలా మంచిపని "

"అందుకు విరాళంగా మీరు కొంత ఇస్తే బాగుంటుంది " రాగం తీసింది ఓ శ్రీమతి

"ముందు మీరిస్తే, మరొకరు యివ్వటానికి ఆస్కార ముంటుంది" కారణం చెప్పింది మరో ఆవిడ

"ఓ అలాగే " అంటూ లోపలికి వెళ్లి వేయి రూపాయలు తెచ్చి వాళ్ళకిచ్చింది. "ఇప్పటికి ఈ వేయి తీసుకోండి మళ్ళీ ఇస్తాను" అంటూ సోఫాలో హుందాగా కూర్చుంది

వాళ్ళందరు సంతోషంతో "అలాగే..." అన్నారు

అంతా చూస్తున్న లచ్చి "నేను పేద దాన్ని, నా మామకు సుస్తి మందులు కొనటానికి డబ్బు కావాలి మీరైనా డబ్బిచ్చి రచ్చించండి " దీనంగా బ్రతిమాలింది

వాళ్ళు ఒకరి ముఖాలొకరు చూచుకున్నారు

"యే లచ్చి, ఏమిటాఏడుపు ? ... ఈ సంఘం బీదవారికి నీక్కాదు. వెళ్ళు, వెళ్ళు.. " కోపంగా అంది సుబ్బమ్మ

"నే. ."

"వెళ్తావా ? లేదా ." గర్జించింది.

"అమగారు " ఏడ్చింది.

"వెళ్ళు.. "

కన్నీళ్లతో వెనుతిరిగింది లచ్చి ఆపదలో ఆదుకుంటారని ఆశించింది. కాని, నిరాశ ఎదురైయింది

గేటుదాటి రోడ్డుపై నడక సాగించింది 'ఇంత మనుసులు సందాలకు యేలకు, యేలు ఇస్తారు. అవసరానికి ఆదుకోరు పేరుకోసం

పాకులాట. మనసులేని మనుషులు. ఈ సంఘం బీదలకట! కట్నాల్లో ఉడుకుంటూ రట! తను పేదరాలిని కాదా? ఆరి చూపుల్లో పేదలు ఎలా ఉంటారో! ... సుబ్బమ్మ మేలను మరిసింది ఈవిడ బిడ్డలకు సుస్తీ చేస్తే రాత్రింపవళ్లు చాకిరి చేసింది నా బిడ్డను రక్షించావు లచ్చి, నీ మేలు మరసిపోను అన్న ఆవిడ ఎపుడు నీకేం కావాలన్నా అడుగు ఇస్తా-అన్న ఆవిడ ... ఈయాల ...' ఆలోచించలేకపోయింది వేగంగా నడుస్తుంది

చెట్టు కింద కూర్చున్న రంగయ్య కనిపించాడు చీకటిలో మళ్లీ జ్యోతి వెలిగింది. చెప్పులుకుట్టే రంగయ్య తనకు బాగ తెలుసు చాలసార్లు అవసరానికి ఆదుకున్నాడు డబ్బు ఉంటే ఇవ్వకమానడు.. ఆశలో రంగయ్యను సమీపించింది

రంగయ్య వయసు, యాభై దాటింది ముడతలపడ్డ చర్మం, బట్టతల చినిగిన పంచె మాత్రం కట్టుకొని యున్నాడు అతనిచుట్టు చెప్పుల జతలు-కొన్ని పాతవి, కొన్ని కొత్తవి ఉన్నాయి. రంగయ్య పాతచెప్పు కుట్టు చున్నాడు

" రంగయ్య తాత, రంగయ్య తాత!" ఆత్రుతగా పలకరించింది లచ్చి.

రంగయ్య తలెత్తి లచ్చిని చూచి "నీవా, లచ్చి... ఏంటె ఇలా వచ్చావ్?" ప్రశ్నించాడు

"మామకు సుస్తీ జాస్తి అయింది. నీ కాడ డబ్బులుంటే ఇవ్వు తాత..."

"ఏంటే!... రాముడికి సుస్తా?... నాకు తెలవనే తెలవదు పొద్దునుండి బేరంలేదు ఈ అర్ధరూపాయి ఉంది ఇందా..." అంటూ పంచెన ముడివేసిన అర్ధరూపాయి లచ్చిచేతికిచ్చాడు

...తిరిగిస్తే బాధపడతాడని తీసుకుంది చేసేదిలేక నిరాశలో వెనుతిరిగింది ఎక్కడికి వెళ్లాలో లచ్చికి తోచలేదు. అడుగులు తడబడ్డాయి.

రాజమ్మ... మళ్ళీ ఆశ చిగురించింది 'అడిగితే ఇవ్వకపోదు ఆమెకి డబ్బు కావలసినంత ఉంది. యిలాసాలకు యేలకు, యేలు ఖర్చుచేసే రాజమ్మ ఓ పాతిక ఇవ్వకపోదు' సాటి స్త్రీని ఆదుకుంటారనే ఆశ. వేగంగా నడుస్తుంది

గేటు తెరుచుకొని లోపలికెళ్లింది. హాల్లో కెళ్లి... "అమగారు... అమగారు" అంటూ పిలిచింది.

" . ... ... ..."

"అమగారు.. అమగారు" మళీ పిలిచింది

" పైకి రా..." ఓ కంఠం వినిపించింది ఎవరి కంఠమో సరిగా గుర్తించలేదు లచ్చి. ఆత్రుతతో పైకి నడిచింది. గదిలోకి అడుగిడింది తలుపులు మూసుకున్నాయి. భయంతో వెనుతిరిగింది. రంగనాథం తూలుతూ కనిపించాడు లచ్చి భయంతో కంపించిపోయింది

రంగనాథం రాజమ్మ, భర్త తండ్రి ఆస్తిని అనుభవిస్తున్న విలాస పురుషుడు. అతనికి లేని వ్యసనలు లేవు

లచ్చి భయంలో వెనక్కు అడుగువేస్తూ 'బాబుగారు నా మామకు సుస్తీ చేసింది. మందులకు డబ్బు కావాలి.." అంది

"ఎంత కావాలంటే అంత ఇస్తాను.. నన్ను ఆనందపరుచు.." అంటూ అడుగ ముందుకు వేశాడు

"బాబుగారు..." భయంలో వెనక్కు జరిగింది లచ్చి

"ఎవరు చూడరులే. రా" అంటూ మీదికి రాబోయాడు


లచ్చి అలాగే వెనక్కు జరిగింది కళ్లల్లో నీళ్లు నిండాయి చేతులెత్తి దండం పెట్టింది. రంగనాథం ఇవేమి గమనించే స్థితిలో లేడు లచ్చిని తన రెండు చేతులతోను బంధించాడు లచ్చి పెనుగులాడింది జాకెట్టు చిరిగింది ఆవేశంతో బలాన్నంత కూడగట్టుకొని రంగనాధాన్ని త్రోసింది అతను తూలుతూ కిందపడాడు అదే అదునుగా తలుపులు తెరుచుకొని బయటికి పరుగెత్తింది లచ్చి

రంగనాధం కిటికిలో నుండి చూస్తున్నాడు కొంగును వంటికి కప్పుకొని నడుస్తుంది

### జీవితం!

నిరీక్షిస్తున్నా!
నిరీక్షిస్తున్నా!
ఎంతో ఓర్పులో
పరీక్షిస్తున్నా!
నా మనుగడ
మారిపోతుందని,
అలముకొన్న అశాంతి
పారిపోతుందని —
శిశిరం నిష్క్రమించి,
వసంతం ప్రవేశించి,
చిరునవ్వుల జల్లులు
కురిపిస్తుందని —
విషాదపు నీడలు
తొలగిస్తుందని —
నా నిరీక్షణ
ఫలిస్తుందో లేదో?
నా అన్వేషణ
గెలుస్తుందో లేదో?
అయినా నేను
నిరీక్షిస్తూనే ఉన్నా!!

— వి. వి. ఎస్. బి. కుటుంబరావు



లచ్చి. ఏమి ఆలోచించలేకపోయింది మామను చేరుకోవాలి వేగంగా నడుస్తుంది

రంగయ్యకు ఏదోవేరం తగిలినటుంది. పనిలో ఉన్నాడు. సభ్యులను సాగనంపుతుంది సుబ్బమ్మ ... ఇవేమి గమనించలేదు లచ్చి మామను చేరుకోవాలి అంతే...

గూడెం సమీపించింది ... గుడిసెలోకి అడుగిడింది . మామ మంచం దగ్గరకు వెళ్ళింది .."మామా !" దుఃఖంతో పూడక పోయిన కంఠంతో పలకరించింది.

"... ... .."

"మామా !.."

"... ... ..."

"మామా!..." కుప్పగా కూలిపోయింది లచ్చి. తన మామను చేరుకోవాలనే ఆత్రుతతో వచ్చింది .. చేరుకుంది......

"ఎలా ఉంది? " ప్యాడ్ టీపాయ్ మీద ఉంచి ప్రశ్నించింది నీలమ్మ... ఇంతవరకు చదివి వినిపించిన కథ బాపతు రచయిత్రి.

"చాల బాగ వ్రాశారండి"— ఇంతవరకు

## క థ కా ని క థ

ఆ కథ విన్న కమలమ్మ అంది.

"వాస్తవాన్ని ఎంత చక్కగా చెప్పారండి" వసంత కామెంట్.

"వింటే మీ కథలే వినాలి..." లలితమ్మ పలుకులు.

"మరీ అంతగ పొగడేస్తున్నారు" చిన్నగా నవ్వింది రచయిత్రి.

"పొగడటం కాదండి, వాస్తవం" వివరించింది వసంత.

పనిమనిషి కాఫీలు తెచ్చి టీపాయ్‌పై నుంచింది. నీలమ్మ తలా ఒక కప్పు, అందించి తాను తీసుకుంది.

"అమగారు..." పలకరించింది పనిమనిషి

"ఏమిటే..." ఆమెవైపు చూసింది నీలమ్మ.

"మా చంటాడికి సుస్తీ .. డాటర్ కాడి కెల్తానమ......"

"అయితే ఇప్పుడే వెళ్తావా?"

"అవునమగారు"

"ఇప్పుడెళ్తే ఎలాగే .. అందులోను ఈ వేళ గెస్ట్స్ వస్తారాయె . పని అంత అయ్యాక వెళ్ళు,"

"అమగారు ... "

"ఊ- వెళ్ళు . ."కోపంగాఅంది నీలమ్మ.

పనిమనిషి ట్రే తీసుకొని వెళ్ళిపోయింది. కమలమ్మ, వసంత, లలితమ్మ ఒకరి ముఖాలొకరు చూచుకున్నారు

'రచయిత్రి ఈమేనా ?' ... కమలమ్మకు సందేహం.

'అందుకే కాబోలు వాస్తవానికి దగ్గరగా వ్రాయగలిగింది' వసంతకు అర్థం అయింది.

'చెప్పేవి శ్రీరంగనీతులు ... ' లలితమ్మ నిట్టూర్చింది

ముగ్గురూ ఎవరికివారు ఆలోచనలతో సతమత మౌతూ ఇళ్ళు చేరుకున్నారు

ముగ్గురు పాఠకులను కోల్పోయిన నీలమ్మ ఈ కథతో మూడువందల మందికి అభిమాన రచయిత్రి అయింది.




నవభారత్ వారి నవలాప్రియదర్శిని

మొదటి సాహితీ బ్యాలెట్ పోటీ ఫలితాలు

పోలయిన ఓట్లలో బహుమతి గెల్చుకున్న

శ్రీ వి. రాజారామమోహనరావు

కొత్తచిగురు నవలకు 34 9% వెన్నెల మెట్లు 32 9%

లీలా మనోహరం 19 4% మర్రినీడ 12 4% ఓట్లు వచ్చాయి.

ఈ సాహితీ బాలెట్ పోటీలో పాల్గొన్న పాఠకులకు మా హృదయపూర్వక అభినందనలు

మొదటి పోటీలో ఓటుచేసి బహుమతులు పొందిన లక్కీ పాఠకులు

జె వి నారాయణ • నిట్టూరు, ఎ. ఆశారాణి : విజయవాడ, కె నిర్మల నంద్యాల, ఎం స్వరాజ్యలక్ష్మి సింగ్‌నగర్, ఎస్ గోవిందారెడ్డి ఎల్కలపల్లి, జి లక్ష్మీదేవి నంద్యాల, ఎస్. ప్రశాంతి సింగరాయకొండ, కె విజయ• తెనాలి, ఎస్. ప్రశాంతకుమార్ హైదరాబాద్ టి ప్రసూన రామన్నపాలెం.

బహుమతులు పొందిన సామాన్య పుస్తక విక్రేతలు

*నవభారత్ న్యూస్ ఏజన్సీస్: గుంటూరు, సుదిత బుక్ సెంటర్: కాకినాడ*

మేము నిర్వహించే మిగతా మూడు బ్యాలెట్ పోటీలను ప్రోత్సహించి పాఠకులు, రచయిత(త్రు)లు, పుస్తక విక్రేతలు బహుమతులు గెల్చుకోండి

మీ గ్రంథాలయాలకు పుస్తకములను ఎన్నికచేసే సందర్భంలో మా నవభారత్ ప్రచురణలను మరవకండి

రెండవ సాహితీ బ్యాలెట్ పోటీలో మీరు ఎన్నిక చేయవలసిన 6 నవలలు

హాలాహలంలో అమృతం5-00, మృదుల5-00, మంచుపల్లకి 5-00, రేపటికొడుకు 6-00, పుత్లి 5-00, కాంతాకనకాలు5-00

కొత్తకాపురానికి వెళ్లే దంపతులకు మీరివ్వవలసిన బహుమతి 'సెక్స్‌సైన్స్' — *డా॥ సమరం — 7-50*

నవభారత్ బుక్ హౌస్ ఏలూరురోడ్డు విజయవాడ-2



**Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada 3. Editor. S. Radhakrishna**